


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 03-10-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 20 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు

# అందించడమే లక్ష్యం

### క్లాప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం జగన్

అమరావతి: గ్రామీణ, పట్టణ, నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా రూపొందించిన 'క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (క్లాప్)-జగనన్న స్వచ్ఛ సంకల్పం' కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా శనివారం విజయవాడ బెంజి సర్కిల్ వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జగనన్న స్వచ్ఛ సంకల్పం సీడీని ఆవిష్కరించారు. 4,097 చెత్త వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఆహ్లాదంగా గడపాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం? క్లాప్‌కార్యక్రమంలో భాగంగా బిన్ ఫ్రీ, లిటర్ ఫ్రీ, గార్బేజ్ ఫ్రీ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే జాతీయస్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో ఉత్తమ ర్యాంక్ సాధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 100 రోజులపాటు జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం కొనసాగనుంది.

**1.20 కోట్ల డస్ట్ బిన్‌ల పంపిణీ**

గృహాల్లోనే తడి, పొడి, ప్రమాదకర (నాప్‌కిన్స్, సూదులు, గ్లౌజ్‌లు, ఎలక్ట్రికల్) చెత్తను వేరు చేసేలా

తరువాయి 2లో..

### మహాత్మునికి ఘన నివాళులు

## అర్పించిన జిల్లా ఎస్పీ



విశాఖపట్నం : జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 152 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి.కృష్ణారావు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి,ఆచరించి, భారతదేశం స్వాతంత్రం సాధించుటలో కీలక పాత్ర పోషించారు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేసి మహోన్నత వ్యక్తిగా

తరువాయి 2లో..

## మహాత్మాగాంధీకి సీఎం వైఎస్ జగన్ ఘన నివాళి



అమరావతి: నేడు జాతిపిత మహాత్మాగాంధీ 152వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారానికి గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో రెండేళ్ల కిందటే అడుగులు పడ్డాయని అన్నారు.

నేటి నుంచి - క్లీన్ ఆంధ్రప్రదేశ్ కు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. మహాత్ముడి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అంటూ ట్వీట్ చేశారు.

## గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున



విశాఖపట్నం : జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున గాంధీజీ , శాస్త్రీజీల ఫోటోలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లు ఎం. వేణుగోపాలరెడ్డి పి.అరుణ్ బాబు డి ఆర్ వో శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## విశాఖ పోర్టు ట్రస్టులో ఘనంగా స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమం



విశాఖపట్నం : ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు విశాఖపట్నం పోర్టు ట్రస్టులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సెప్టెంబర్ 15 నుంచి 30 వరకూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పోర్టు దాని పరిసర ప్రాంతాల్లో పోర్టు అధికారులు పలు కార్యక్రమాలను చేపట్టారు. అక్టోబర్ 1 న స్వచ్ఛ భారత్ 2021 ముగింపు కార్యక్రమాన్ని పోర్ట్ పరిపాలనా భవనం లో ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టును పరిశుభ్రంగా ఉంచుకునేందుకు పలు చర్యలు చేపట్టినట్లు పోర్టు చైర్మన్ కె. రామమోహనరావు వెల్లడించారు. చెట్లను పెంచడం , రోడ్లను వేయించడం, లారీ టైర్లను కడగడం, ఎత్తైన గోడలు నిర్మించడం , ఫాగింగ్ యంత్రాలను ఏర్పాటు చేయడం ధూళిని గాలికి లేవకుండా ఉండేందుకు లారీల ద్వారా నీళ్లను చిలకరించడం, సోలార్

తరువాయి 2లో..

## గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసిన సీఎం జగన్



**- దుబాయ్ ఎక్స్ పోలో ఇండియన్ పెవిలియన్ విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తుంది**

**- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా 4097 చెత్త సేకరణ వాహణాల ప్రారంభించిన ముఖ్యమంత్రి**

**- జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జన్మదినాన స్మృతి నివాళి**

**ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి**

విశాఖపట్నం : జాతిపిత మహాత్మాగాంధి కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిజం చేసారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు ప్రస్తావించారు. ప్రారంభించిన రెండేళ్ళలోనే గ్రామ, వార్డు సచివాయాలు రాష్ట్రంలో 99.9% మంది ప్రజలకు చేరువయ్యాయని అన్నారు. 543 రకాల సేవలు సంతృప్తికర రీతిలో

తరువాయి 2లో..



మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌతం సవాంగ్






మంగళగిరి తెదేపా కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చంద్రబాబునాయుడు

### దసరా ఉత్సవాల దృష్ట్యా దుర్గగుడి ఆలయ కమిటీ నిర్ణయాలు

విజయవాడ: దసరా ఉత్సవాలు విజయవాడలో ఎంతో వైభవంగా జరుగుతాయి. ఈ నేపథ్యంలో భక్తుల తాకిడి కూడా అధికంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని దుర్గగుడి ఆలయ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా టైం స్లాట్ ప్రకారమే దర్శనాలు ఉంటాయని తెలిపింది. రోజుకు 10 వేల మంది భక్తులకు మాత్రమే అనుమతి ఉన్నట్లు పేర్కొంది. భక్తుల ఉచిత దర్శనాల కోసం 2 క్యూలైన్లు ఏర్పాటు చేయగా, ఆన్‌లైన్‌లో టైం స్లాట్ ప్రకారం రూ.100, రూ.300 దర్శన టికెట్లు అందుబాటులో ఉంచనుంది. కాగా ఆన్‌లైన్ టికెట్ల కోసం http://aptemples.ap.gov.in వెబ్‌సైట్ ఏర్పాటు చేశారు.

# తొక్కే కొద్దీ పైకి లేస్తాం

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



రాజమహేంద్రవరం: తొక్కే కొద్దీ పైకి లేస్తాం తప్ప వంగేది లేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరంలో పార్టీ కార్యకర్తలతో కలిసి శ్రమదానం చేశారు. అనంతరం బాలాజీపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ''పనులు జరగనప్పుడు ప్రశ్నించే హక్కు ఉంది. ప్రజలకు ఉన్న హక్కునూ ఎవరూ ఆపలేరు. రాజ్యాంగం కల్పించిన హక్కును అడ్డుకోలేరు. వీర మహిళలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. కుల,

తరువాయి 2లో..

# సచివాలయ వ్యవస్థ ద్వారా నే గాంధీజీ కలలు నెరవేరుతాయి




విశాఖపట్నం : బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అనే సంకల్పం నిజం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిచే ప్రారంభించబడిన మన సచివాలయ వ్యవస్థ ఏర్పడి గాంధీ జయంతి నాటికి రెండు ఏళ్ళు పూర్తి పూర్తయిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శనివారం ఆమె క్యాంప్ ఆఫీసులో జరిగిన సచివాలయ దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు, సంక్షేమ పథకాలు అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ తీసుకురావడం జరిగిందని ప్రజలు ఏ సమస్య ఉన్ననూ వార్డు వాలంటరీ ద్వారా సచివాలయానికి వెళ్లి ఆ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని, గతంలో అనేకమార్లు పలు ఆఫీసుల చుట్టూ తిరిగిననూ పనులు అయ్యేవి కావు అని నేడు ముఖ్యమంత్రి అన్ని సేవలు ఒకే చోట ఉండాలని, అవి సచివాలయాల ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిసి సచివాలయ వ్యవస్థను స్థాపించడం జరిగిందని తెలిపారు. అందుకు తగ్గట్టుగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సేవలు అందించి ఈ సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. అనంతరం చినగదిలి సచివాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకట్రాంరెడ్డి APG-WSEA(రిజిష్టర్డ్ నెం.13/2020), స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భార్గవ్ సుతేజ్, స్టేట్ జాయింట్ సెక్రటరీ కొప్పుల చిరంజీవి, జివిఎంసి కమిటీ ప్రెసిడెంట్ శివ, జివిఎంసి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, ప్రెసిడెంట్, జివిఎంసి కమిటీ సభ్యులు, జివిఎంసి జోనల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మధురవాడలో ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు



మధురవాడ : జాతిపిత మహాత్మా గాంధీజి 152వ జయంతి వేడుకలను శనివారం మధురవాడలో వాడవాడల ఘనంగా నిర్వహించారు, చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, స్వతంత్ర పోరాటంలో గాంధీజీ సూచించిన అహింస మార్గంలో అందరు నడవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, పిల్లా లక్ష్మణ,పోతిన పైడిరాజు, పిల్లా పోతరాజు,పీస రామారావు, పిల్లా అప్పన్న, పిల్లా లక్ష్మణ పాత్రుడు, తదితరులు పాల్గొన్నారు అలాగే మధురవాడ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డిప్యూటీ డీఈవో ప్రేమ్ కుమార్,డిప్యూటీ డీఈవో ప్రేమ్ కుమార్ హాజరై నివాళ్లు అర్పించి అనంతరం మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ఎనలేని సేవలు చేసిన మహోన్నతమైన వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు అయన దారిలోనే ఈ నాటి యువత పయనించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. రక్తదాన చేసందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నమ్మి అప్పలరాజు,నాగోతి నానాజీ, కోనేటి దేవరాజు,బంగారు అశోక్ కుమార్,పోతినశివ, పోలిమాటి సునీల్ కుమార్, మామిడి దుర్గారావు,దిలీప్, రమేష్,ఇల్లి పిల్లి నానాజీ, వాండ్రాసి కొండయ్య,పిళ్ళా చిన్నివెంకట్,అధికార్ల కాళిదాసు,లోడగల అప్పలరాజు,పోతిన ప్రసాద్, చంద్రంపాలెం ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ బుడుమూరి మీనా,ప్రధానోపాధ్యాయులు రాజబాబు తదితరులు పాల్గొన్నారు. అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులును తరమికొట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీజీ అని 5వ వార్డు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు అన్నారు, వైఎస్ఆర్ కాలనీ నిర్వహించిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై నివాళ్లు అర్పించారు, కార్యక్రమంలో పోతిన సురేష్ కుమార్, జె ఎస్ రెడ్డి, ముచ్చు రామారావు, బోర శ్రీను, లక్ష్మీ, కొండమ్మ, దేవ , అప్పలరాజు ,అప్పారావు ఎర్రన్న ,శ్రీను ,ఎల్లారెడ్డి ,మూర్తి ,సుజాత, గాయత్రి, అప్పయ్యమ్మ మరియు కార్యకర్తలు అభిమానులు



# మధురవాడలో జనసేన శ్రమదానానికి బ్రేక్



మధురవాడ : అధ్వానంగా ఉన్న రహదారులను బాగు చేస్తామంటే అడ్డుకోవడం ఇదెక్కడి న్యాయమని జనసేన భీమిలి నియోజకవర్గ ఇంచార్జి సందీప్ పంచకర్ల ఆవేదన వ్యక్తం చేసారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు శనివారం మధురవాడలో తలపెట్టిన శ్రమదానం కార్యక్రమానికి పోలీసుల రంగప్రవేశంతో బ్రేక్ పడింది. మహా విశాఖ జోన్ 2 ఆరో వార్డు పరిధి బక్కన్నపాలెం గ్రామంలో గల ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలను శ్రమదానం ద్వారా మరమ్మతులు చేయడానికి వచ్చిన జనసైనికులను పీఎం పాలెం పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పీఎం పాలెం సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు, ప్రభుత్వం రహదారిని పూర్తిస్థాయిలో నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని సిఐ జనసైనికులకు తెలిపి రహదారి మరమ్మత్తుల పనులు విరమింపజేశారు. దీంతో జనసైనికులు కాసేపు బక్కన్నపాలెం గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పనితీరును ఎండగట్టారు, గుంతలు పడిన రహదారులను శ్రమదానం చేసి బాగు చేస్తామంటే ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, పోతిన అనురాధ, శాఖరిశ్రీను, సంతోష్ నాయుడు, వాండ్రాసి శ్రీను అనిల్,సాయి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు అయితే అక్కడికి చేరుకున్న వైసీపీ నాయకులు బొట్టా అప్పలరాజు, పోతిన మూర్తి బాబు, పోతిన ఎల్లాజీ తదితరులు మీడియాతో మాట్లాడుతూ జనవరి 2021 లోనే కోటి 74 లక్షలతో మంత్రి అవంతి శంకుస్థాపన చేశారని అలాగే టెండర్లు కూడా పూర్తయ్యాయని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అయిందని మరో నెల రోజుల్లో రహదారి పనులు ప్రారంభం కానున్నాయని, ఈ విషయం తెలియక జనసైనికులు తొందర పడ్డారని అన్నారు.

## మహాత్మ గాంధీజీ కలలను సాకారం చేస్తున్నది ప్రధాని మోదీ యే
### - బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక : జాతిపిత మహాత్మా గాంధీ 152 వ జయంతి సందర్భంగా గాజువాక పాత కర్ణావాని పాలెం బీజేపీ పార్టీ కార్యాలయం లో బీజేపీ గాజువాక కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో శనివారం మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ బాపూజీ మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహం ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయనకు పార్టీ పెద్దల సూచనల మేరకు ఘణ నివాళులర్పించామని అన్నారు. అదేవిధంగా గాంధీజీ కలలు కన్న స్వచ్ఛత గ్రామ స్వరాజ్యం సుపరిపాలన వంటి గాంధీజీ కలలను సాకారం చేస్తున్నది దేశ ప్రధాని నరేంద్ర మోదీయేని అన్నారు. అనంతరం అందరకి మిఠాయ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరసపల్లి నూకరాజు, గోలి శంకరరావు ,బాట శ్రీను, శశిదరన్ పిళ్లై ,బోండా యల్లాజీ, బోండా శ్రీదేవి, పుష్ప లత,కిల్లాడి ముసలయ్య ,అప్పలరాజు ,కోసూరు తాతారావు ,పద్మ , సత్తిబాబు ,తూటా.సోమశేఖర్ ,సిరసపల్లి అప్పారావు,రామస్వామి,రాజశేఖర్ ,గంతకోరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ -3 డీలర్స్ కార్యవర్గం ఎన్నిక

గాజువాక : పాత గాజువాక వాసవి కళ్యాణమండపం లో శనివారం గాజువాక సర్కిల్-3 రేషన్ డీలర్స్ కార్యవర్గ ఎన్నిక జరిగింది ఈ కార్యవర్గాని కి గౌరవ అధ్యక్షులుగా తిప్పలు వంశీ రెడ్డి (74 వార్డ్ కార్పొరేటర్) అధ్యక్షులుగా కేసరపు సతీష్ ప్రధాన కార్యదర్శి గా గంట్యాడ అప్పలరాజు కోశాధికారిగా చికలే మణిబాబు మిగిలిన కార్యవర్గం సభ్యులును ఎన్నికోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిరాజు,గాజువాక ఏ ఎస్ ఓ మూర్తి, గాజువాక సర్కిల్-3 డీలర్స్ పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# తొక్కే కొద్దీ పైకి లేస్తాం

మత, వర్గ రహిత సమాజం నిర్మించడం మన ఆకాంక్ష. రాజకీయ సాధికారత కోసం పోరాటం చేస్తున్నా. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు అండగా ఉండాలని వచ్చా.

**నా సహనాన్ని తేలిగ్గా తీసుకోకండి..**

రాజకీయ పార్టీ నడపటం అంత సులువు కాదు. శ్రమదానం నాకు సరదా కాదు. రాజకీయం అనేది కష్టమైన ప్రక్రియ. నేను నిలబడటానికి ఎన్ని దెబ్బలు తిన్నానో మీకేం తెలుసు. ఒడిదొడుకులు, ఓటములు అధిగమించి నిలబడేందుకు వచ్చా. మనం ఇచ్చే పన్నులు ప్రభుత్వం ఖాజానాకు వెళ్తాయి. ప్రభుత్వం వద్ద డబ్బులున్నాయి. మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం. యాక్షన్, కెమెరా, కట్ అని వెళ్లే వ్యక్తిని కాదు. పచ్చి బూతులు తిడితే భయపడే వ్యక్తిని కాదు.

**సీఎం అయ్యాకే సీఎం అని పిలవండి..**

నా కోసమే ఆలోచిస్తే తిట్టినవారిని కింద కూర్చోబెట్టి నార తీసేవాడిని. ప్రజల కోసమే తిట్లు తింటున్నా. ఇంతకాలం మానసిక అత్యాచారాలు భరించా. ఎన్నో మాటలు పడ్డా.. నా సహనాన్ని తేలిగ్గా తీసుకోకండి. పవర్ వచ్చాకే పవర్ స్టార్ అని పిలవండి. సీఎం అయ్యాకే సీఎం అని పిలవండి. ఇప్పుడు జనసేనాని అని పిలవండి.

**ఒక కులాన్ని వర్గ శత్రువుగా ప్రకటించడం మంచిది కాదు..**

మేము బాధ్యతగా ఉంటాం. అధికార ఎమ్మెల్యేలకు కూడా పోలీసులు, అధికారులు బాధ్యతగా ఉండాలని చెప్పాలి. ఏ కులంలో పుట్టాలో ఎంపిక చేసుకునే అవకాశం లేదు. ఎలా ప్రవర్తించాలనేది మన చేతిలో ఉంది. కులంలో చాలా గొప్పోళ్లు ఉంటారు. ఒకరు అన్నారని కులాన్ని నిందించకూడదు. ఒక కులాన్ని వర్గ శత్రువుగా ప్రకటించడం మంచిది కాదు. కులాల పేరిట కొట్లాటలతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్ర పెత్తనమంతా కేవలం రెండిళ్లకే పరిమితం అంటే కుదరదు. ప్రజాస్వామ్యంలో అణచివేత ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

## విశాఖ పోర్టు ట్రస్టులో ఘనంగా స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమం

పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా పోర్టుకు కేంద్ర ప్రభుత్వం 2019 ఏడాదికి గాను దేశంలోనే మూడో పరిశుభమైన పోర్టుగా ఎంపిక చేసిందని పోర్టులో పరిశుభ్ర వాతావరణాన్ని కొనసాగించడానికి సహకరించిన ప్రతి ఒక్కరిని చైర్మన్ అభినందించారు. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ 2021 సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు పోర్టు లోని అన్ని విభాగాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించింది. స్వచ్ఛభారత్ లో భాగంగా విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ పలు కార్యక్రమాలను నిర్వహించింది. వీటిలో ప్రధానంగా పోర్టు పరిసరాలలో పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ పై ఇంటింటికి ప్రచారం వంటి కార్యక్రమాలతో పాటు జాలరి పేట, బీచ్ రోడ్డు, కాన్వెంట్ జంక్షన్, హార్బర్ పార్క్ తో పాటుగా పోర్టు పరిసర ప్రాంతాలలో ప్రజలకు పరిశుభ్రత పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. వీటితోపాటుగా పరిశుభ్రతపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోర్టు ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతోపాటుగా పోర్టు విభాగాధిపతులు తమ తమ విభాగాలలో ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు.

పాఠశాల విద్యార్థులలో , పోర్టు కాలనీ నిర్వాసితులలో స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించే క్రమంలో పలు కార్యక్రమాలను పోర్టు యాజమాన్యం నిర్వహించింది. పాఠశాల విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, వకృత్వ పోటీలను, పోర్టు కాలనీ నివాసితులను పరిశుభ్రతపై పోటీలను నిర్వహించారు. విజేతలకు ముగింపు కార్యక్రమంలో భాగంగా బహుమతులను అందజేశారు. అనంతరం చైర్మన్ రామ మోహన రావు పోర్ట్ ఉద్యోగుల స్వచటా ప్రతిజ్ఞ చేయించారు. పోర్ట్ ఉద్యోగుల తో కలిసి ఆయన స్వచ్ఛ భారత్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ చీఫ్ విజిలెన్స్ అధికారి, సెక్రెటరీ పోర్ట్ విభాగాధిపతులు అధికారులు, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని నిజం చేసిన సీఎం జగన్

ప్రజలకు అందిస్తున్న గ్రామ వార్డు సచివాయలకు సెల్యూట్ అని అన్నారు. కేవలం 21 నెలలలోనే 3.08 కోట్ల వినతులు పరిష్కరించడం దేశ చరిత్రలో సరికొత్త రికార్డు అని అన్నారు. దుబాయ్ లో నిర్వహిస్తున్న ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన ఇండియన్ పెవిలియన్ భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వ సంపద యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పడమేకాక పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తుందని అన్నారు. దుబాయ్ ఎక్స్ పోలోని ఇండియన్ పెవిలియన్ భారత దేశ వాతావరణం మరియు జీవ వైవిద్యం, స్పేస్, పట్టణ మరియు గ్రామాభివృద్ధి, ఓర్పు మరియు కలివిడి, గోల్డెన్ జూబ్లి, జ్ఞాన సంపద మరియు నేర్చుకోవడం, ట్రావెల్ మరియు కనెక్టివిటీ, ప్రపంచ లక్ష్యాలు, ఆరోగ్యం మరియు సంపద, ఆహారం, వ్యవసాయం, జీవనాధారం మరియు నీరు మెదలగు అంశాలు తెలియజేస్తుంది. మెరుగైన పారిశుద్యమే లక్ష్యంగా రూపొందించిన క్లీన్ ఆంధ్రప్రదేశ్- జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాందీ జయంతి సందర్భంగా శనివారం ప్రారంబించారని ఈ మేరకు 4097 నూనత చెత్త సేకరణ వాహనాలు జెండా ఊపి ప్రారంబించారని అన్నారు. వైఎస్ ఆర్ కడప జిల్లా బద్వేల్ ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య సతీమణి డాక్టర్ దాసరి సుధ ని వైఎస్ ఆర్ సిపి పార్టీ అబ్యర్ధిగా పార్టీ అధిష్టానం బరిలో నిలబెడుతోందని, ఉన్నత విధ్యావంతురాలు, డాక్టర్ అయిన ఈమెను 2019 కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించుకోవాలని బద్వేల్ ఓటర్లకు పిలుపునిచ్చారు.

## ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యం

ప్రతి ఇంటికి మూడు డస్ట్ బిన్‌ల చొప్పున క్లాప్ కార్యక్రమంలో భాగంగా మునిసిపాలిటీల్లో ప్రభుత్వం పంపిణీ చేయనుంది. 123 కార్పొరేషన్‌లు, మునిసిపాలిటీల్లోని 40 లక్షల గృహాలకు 1.20 కోట్ల డస్ట్ బిన్‌లు పంపిణీ చేస్తారు. ఇందుకు రూ.100 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తోంది. జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో 1,500 పబ్లిక్ టాయిలెట్లు నిర్మించనున్నారు. మరింత మెరుగ్గా చెత్త సేకరణ, తరలింపు కోసం 3,097 ఆటో టిప్పర్లు, 1,771 ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేయనున్నారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను 5,868 జీపీఎస్ ఆధారిత గార్బేజ్ టిప్పర్ల ద్వారా గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లకు తరలిస్తారు. 124 మునిసిపాలిటీలలో 231 గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్(జీటీఎస్)లు ఏర్పాటు చేయడంతో పాటు 72 మునిసిపాలిటీలలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఐఎస్‌డబ్ల్యూఎమ్) ప్రాజెక్టుల కోసం ఏజెన్సీల ఖరారుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. లక్ష పైచిలుకు జనాభా కలిగిన 32 మునిసిపాలిటీలలోని డంప్ సైట్‌లలో వ్యర్థాల నిర్మూలనకు టెండర్లు పిలవాలని మున్సిపాలిటీలను ఆదేశించారు. రాష్ట్రంలోని 65 నాన్ అమృత్ సిటీలలో సెప్టిక్ ట్యాంక్‌ల నుంచి సేకరించిన వ్యర్థాలను శుద్ధి చేసేందుకు ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎఫ్ఎస్‌టీపీ) ఏర్పాటు చేయనున్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

అవతరించారని,బాపూజీ చూపిన అహింసా,సత్యం, సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సతీష్ కుమార్ ఐపిఎస్.,అదనపు ఎస్పీ ఎస్‌ఈబి., బి.లక్ష్మీనారాయణ అదనపు ఎస్పీ క్రైమ్స్, డీఎస్పీలు ఎస్.అప్పల నాయుడు, కె.ప్రవీణ్ కుమార్, పి.శ్రీనివాసరావు, అర్.పి.ఎల్.శాంతికుమార్, ఇన్స్పెక్టర్ లు పివివి.నరసింహారావు, పైడపునాయుడు, రేవతమ్మ,కళ్యాణి, బి.రామకృష్ణారావు, కె.వెంకటరావు,అర్.ఎస్.ఐ నాయుడు మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పరవాడలో దుర్గాదేవి నవరాత్రుల రాటోత్సవం

## ముఖ్య అతిథిగా ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనువాస్ హాజరు






పరవాడ : పరవాడ గ్రామంలో బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్న నవరాత్రులో ఉత్సవాల్లో భాగంగా శనివారం బొంకులదిబ్బ స్టేజి వద్ద దుర్గాదేవిరాటోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ ఎం.పి.పి పైల పద్మ లక్ష్మీ శ్రీనివాస్ రావు హజరై అమె చేతుల మీదుగా పందిరి రాట వేసి పూజ కార్య క్రమం నిర్వహించారు. అనంతరము ఎంపిపి పైల పద్మలక్ష్మి శ్రీనువాస్ మాట్లడుతూ ప్రతిఏడాదిలాగే ఈ ఏడాదికూడా శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో....

జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, 3వార్డు మెంబర్ పైల హరీష్, వై.సి.పి నాయకులు చీపురుపల్లి శ్రీను, పైల అప్పలనాయుడు, పరవాడ 2 వ వార్డ్ మెంబెర్ వర్రీ లక్ష్మీ, పైల పైడం నాయుడు,వార్డ్ మెంబెర్లు, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ

## 152 వ జయంతి వేడుకలు



గాజువాక : నడుపూరు గాంధీపార్క్ లో మహాత్మా గాంధి 152 వ జయంతి వేడుకలు నడుపూరు పైడిమాంబ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా గాజువాక వైయస్సార్ సీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, స్టీల్ ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్ 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు విచేసి గాంధీ జీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం లో తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ శాంతి, అహింస, సత్యాగ్రహాన్ని ఆయుధంగా మలచుకొని బ్రిషర్లను దేశం నుండి తరిమికొట్టిన స్వాతంత్ర్య సమర యోధుడు జాతిపిత, మహాత్మా గాంధీ అని కొనియాడారు. మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాదిస్తేనే దేశాన్ని సుభిక్షంగా వుంటుంది.

అ దిశగా మనమంతా కృషి చేయాలని కోరారు. కార్పరేటర్ గంధం శ్రీను మాట్లాడుతూ దేశ యువత మహాత్ముడు సూచించిన అహింసా మార్గం లో నడుస్తూ, భారతదేశ ప్రగతికి తోడ్పడాలని ఆకాంక్షియించారు. కార్యక్రమం అనంతరము పేద మహిళలకు చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో పైడిమాంబ కమిటీ అధ్యక్షు, కార్యదర్శి లు మంత్రి శంకర్ నారాయణ, తాటికొండ సుదర్శన్ రావు,గోందశి సత్యరావు అలాగే కమిటీ సభ్యులు చెలిబోయన నాయుడు,మంత్రి గోపి నారాయణ, ములగపాక బాబురావు,జీత్తుక రాజు, కులుకూరి శ్రీను, పీత నాగరాజు,జాగరపు అప్పారావు, తాటికొండ అచ్చుతా,నరవ శ్రీనివాస్,ఇందల దేముడు, తాటికొండ జగదీష్,శిర చిన్న రావు, బెల్లల నాగేశ్వరావు, పల్ల అప్పలరాజు, ఎంమ్ కే న్ మూర్తి, యండ కృష్ణ, పల్ల గోపి,కాదులూరి కనక రావు. ఇందల అపలరాజు, చెలూరి ఈశ్వర్ రావు, బెల్లల పేంటిబాబు, శిర మురళి తదితరులు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన మంత్రి అవంతి



భీమునిపట్నం : తగరపు వలస పుడ్ బాల్ గ్రౌండ్ లో గాంధీ జయంతి సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ ని పేషంట్స్ తాలూకా వివరాలు అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని. పద్మా వతి రామునాయుడు , జెడ్పీ టి సి గాడు వెంకటప్పడు, వైస్ ఎం పి పి బోని బంగారు నాయుడు, జిల్లా వైద్య శాఖ అధికారులు మరియు ప్రముఖ హాస్పిటల్స్ నుంచి వచ్చిన డాక్టర్స్ వైసీపీ నాయకులు కొప్పల రమేష్, కొప్పల ప్రభావతి ,చిల్ల. కరుణాకర్ రెడ్డి, చిల్ల భాస్కర్ రెడ్డి, చిల్ల.వంశీరెడ్డి,భీమిలి పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బింగి హరికిరణ్ రెడ్డి,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక నృత్య పోటీలు

## -ప్రశంసలందుకున్న నృత్యదర్శకులు మహమ్మద్ షకీల్ - సినీ నిర్మాతకు ఘన సన్మానం



విశాఖపట్నం : మిరాకిల్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు నృత్యదర్శకులు షకీల్ ఆధ్వర్యంలో వైశాఖి జల ఉద్యానవనంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కళాకారులకు చిన్నారులకు వివిధ విభాగాలలో సాంస్కృతిక నృత్య పోటీలు జరిగాయి కళాకారులు చిన్నారులు నృత్య పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్ షకీల్ మాట్లాడుతూ మిరాకిల్ డాన్స్ అకాడమీ స్థాపించిన దగ్గర నుండి ప్రతి సంవత్సరం క్రమంతప్పకుండా కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి తానే స్వయంగా నృత్యపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు

పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా డ్రీమ్ ప్రాజెక్ట్ చైర్మన్ రవిశంకర్ వైశాఖి జల ఉద్యానవనం ఎండి సిహెచ్ చిట్టిబాబు ఏయూ మాజీ రిజిస్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు జీవీఎంసీ మాజీ మేయర్ డాడీ సత్యనారాయణ కళారంగ ప్రముఖులు కె రాజు, పలువురు అతిథులుగా పాల్గొని ప్రసంగించి కళాకారులను అభినందించారు

# విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



సబ్బవరం : మండలంలోని గణపతి నగర్ గ్రామంలో శనివారం జాతి పిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని యువజన సంఘం ఆధ్వర్యంలో స్కూలు పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.ఇరువాడ సర్పంచ్ బలిరెడ్డి లక్ష్మీ, కనకరాజు.అసకపల్లి %ఫీూజ% కర్రి అప్పారావు.అసకపల్లి సర్పంచ్ కర్రి నరిశింగరావు. పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ,పెన్సిలు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కర్రి శ్రీనువాసరావు.బలిరెడ్డి ఉమా మూలయ్య.సబ్బవరం హైస్కూల్ చైర్మన్ కర్రి జగ్గారావు.యువజన సంఘం అధ్యక్షుడు మామిడి అర్జునరావు.స్థానిక నాయుడులు రేసుపూడి రమణ.మామిడి కొండలరావు. గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# వాహనాల పార్కింగ్ కొరకు తహశీల్దార్ కు వినతి



అరకులోయ : ప్రముఖ పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయ.టౌన్ షిప్ లో పార్కింగ్ సమస్య ఉత్పన్నమవుతుండంతో వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో వాయుపుత్ర మోటార్ యూనియన్ వెహికల్ యూనియన్ నాయకులతో స్థానిక తహసీల్దార్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వైసిపి జిల్లా ఎస్టిసెల్ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ అరకులోయ పర్యాటకకేంద్రం కావడంతో నిత్యంఅధిక సంఖ్యలో పర్యాట కులు రావడంతో పార్కింగ్ సమస్య ఏర్పడుతుందని పార్కింగ్ కోసం గతంలో కేటాయించిన స్థలంలో కేటాయించాలని తహసీల్దార్ కు విన్నవించామని ఆయన అన్నారు. సమస్య పరిష్కారానికి తాసిల్దార్ సానుకూలంగా స్పందించారనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అరకు లోయ టౌన్ షిప్ ఎంపిటిసి దునియా ఆనంద్, ఈ కార్యక్రమంలో మోటార్ యూనియన్ అధ్యక్షులు జన్ని రాము, మోటార్ యూనియన్ కార్యదర్శి పెద్ద సాంబ,సత్తిబాబు, సీనియర్ మోటార్ యూనియన్ నాయకులు పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయండి



మెగా రక్తదాన శిబిరం కరపత్రాల ఆవిష్కరిస్తున్న దృశ్యం

చోడవరం : పట్టణంలోని విశ్వనాధ్ టైప్ ఇన్సిట్యూట్, చేగువేరా హెల్పింగ్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో ఈనెల 13 బుధవారం జరగబోయే 14వ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని టైప్ ఇన్సిట్యూట్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తెలిపారు. మెగా రక్తదాన శిబిరము కు సంబంధించి శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. చోడవరం వ్యాపార వీధి శ్రీ వివేకానంద కళాశాల ప్రాంగణం నందు సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంకు, గాజువాక ఫస్ట్ బ్లడ్ బ్యాంకు, విశాఖ వారి సహకారంతో జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని కోరారు.

ఆ రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రక్తదాన శిబిరం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు9014771813, 965256981 మొబైల్ నంబర్లకు సంప్రదించాలని విశ్వనాధ్ కోరారు..

# దివీస్ లాబొరేటరీస్ అధ్వర్యంలో స్వచ్ఛ భారత్



భీమునిపట్నం : మహాత్మా గాంధి పుట్టిన రోజు సందర్భంగా శనివారం అన్నవరం,చిప్పాడ, గుడివాడ , గ్రామాలలో దివీ స్ లాబొరేటరీస్ అధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ను నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామాన్ని శుభ్రంగా ఉంచ టానికి కావాల్సిన సుమారు లక్ష రూపాయల విలువ చేసే పనిముట్లు అందజేశారు.అలాగే గ్రామాన్ని శుభ్రంగా ఉంచటానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో దివిస్ లాబొరేటరీస్ ప్రతి నిధులు నాగరాజు, సురేష్ కుమార్, నరసింహా రావు, శేఖర్, అశోక్ మరియు ఫణిమేరుగ సంతోషి, అన్నవరం సర్పంచ్,సురపతి దుర్గాలమ్మ, ఎంపీ టీసీ, అన్నవరం,వెంపాడ రమావతి, చిప్పాడ సర్పంచ్ చిల్లా జమున, సర్పంచ్, గుడివాడ పాల్గొన్నారు.

# ఎస్ఓఎస్ ఆధ్వర్యంలో

# పిల్లల పెంపకం పై అవగాహన సదస్సు

భీమునిపట్నం : పిల్లల ప్రవర్తన లో సానుకూల మార్పు రావాలంటే తల్లి దండ్రుల ప్రవర్తన మారాలని ప్రముఖ జీవన నైపుణ్యాల శిక్షకులు , సైకాలజిస్ట్ జెట్లి దొంతల అన్నారు.శనివారం స్థానిక ఎస్ ఓ యస్ ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రుల శిక్షణ కార్యక్రమం లో ఆయన తల్లి దండ్రులకు పిల్లల పెంపకం పై మెళుకువలు నేర్పారు.ఆచరించి చెప్పే దానికి ఆదరణ వుంటుందని ఆయన అన్నారు.అలాగే పిల్లలని ఆత్మ విశ్వాసం వంటి లక్షణాలు నూరిపోయాలని తెలిపారు.భార్య భర్తల మధ్య అన్యోన్యత వున్న కుటుంబాలలో పిల్లలు మానసిక ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. మహిళలు మాట్లాడుతూ ఇంతకు ముందెప్పుడూ ఇటువంటి విషయాలు తెలియదని, అద్భుతమైన అవకాశం కల్పించిన ఎస్ ఓ యస్ కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోన రవీంద్ర , ప్రాజెక్ట్ ఇన్ ఛార్జ్ కె.దుర్గ రాజు ,కో ఆర్డినేటర్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయ బడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

### విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ గారి 152వ జయంతి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా కె.కె రాజు మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా. కె కె రాజు మాట్లాడుతూ భారతదేశానికి అహింసామార్గంలో స్వాతంత్ర్యం సముపార్జించిపెట్టిన సత్యాగ్రహ సేనాని మన జాతిపిత మహాత్మాగాంధీ గారని ఆయన తన జీవితాన్నే ప్రయోగశాలగా మార్చుకుని సత్యశోధన చేసిన మహా జ్ఞాని బాపూజీగా భారతీయుల అభిమానం చూరగొన్న మహనీయుడని కొనియాడారు. భారతదేశాన్ని బానిసదేశంగా ఏలిన బ్రిటిష్‌వారు వెన్నులో వనుకు పుట్టించి చివరికి వారిచేతే కాకుండా ప్రపంచ దేశాలతోనే కొనియాడబడిన ఆయన ఆశయ సాధనకు మనందరం కృషిచేయాలని అందుకే ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం కోసం సచివాలయ వ్యవస్థకి, గ్రామ/వార్డు వాలంటరి వ్యవస్థకు శ్రీకారంచుట్టి అన్ని సంక్షేమ పథకాలు,పౌర సేవలు ప్రజల ముంగిటకు అందేలా చేసి ప్రపంచ దేశాలకు మన ముఖ్యమంత్రి.వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,కార్పొరేటర్లు కతారి.అనిల్ కుమార్ రాజు,యస్.పద్మరెడ్డి,సారిపిల్లి గోవింద్,ఆళ్ళ లీలావతి, పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి,రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలి, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు,వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలి రవి, డైరెక్టర్లు,మహిళ నాయకురాల్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



*జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విశాఖపట్నం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళులు అర్పిస్తున్న విశాఖపట్నం వైఎస్ఆర్‌సిపి పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ, విశాఖపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మరియు యు.జి.సి కోర్ కమిటీ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ రామ జోగేశ్వరరావు, సీనియర్ బార్ కౌన్సిల్ మెంబర్ కృష్ణ మోహన్, విశాఖ బార్ అసోసియేషన్ సెక్రెటరీ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.*



*విశాఖపట్నం వేపగుంట దరి పొర్లుపాలెం గ్రామంలో విశాఖ డాన్సర్లు & కొరియోగ్రాఫర్లు అసోసియేషన్ వారు విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ను ప్రముఖ సంఘ సేవకురాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పేడాడ రమణి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ కళాకారిణి శివజ్యోతి తొలి బంతి విసరగా పేడాడ రమణి కుమారి తొలి బ్యాటింగ్ చేసి టోర్నీని లాంఛనంగా ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశాఖ కళాకారుల సంఘ అధ్యక్షుడు జనార్ధన్, కోశాధికారి జెఎంఆర్ నెహ్రూ మరియు డాన్సర్లు రవి, బాలు, భాస్కర్, రమేష్ మాస్టర్, సమీర్, వెంకట్ మరియు లుక్స్ రాజు హాజరయ్యారు.*

# సమయం

## సూర్యదేవ దండం

శిరస్సొంచి మొక్కేము సూరుడుకి
సరస్సులో గంగతో - దోసెళ్ళు నీళ్ళతో
దయ సూపవయ్య స్వామి
క్వారీ కొండల్లో - రాళ్ళ బరువు పనివున్నా?
కందకాలు తవ్వుల్లో - గునపాలు చేతున్నా?
బుగ్గి, బురదల్లో - ఒడలిరగ శ్రమగున్నా?
తోడు, నీడ - నీదేనయ్యా...
పనిలో మునిగితే - వేళ్ళెంటో తెలియదు
పగలంత వెలుగుతో - పనితలపే వుండును
వెలుతురు సోకి - శ్రమలే వేగం
పనిలో చేతులు - శ్రమకే భాగం.
గమ్మత్తు గున్నది - ఈ పొద్దు పొద్దా...
గుంకుపోతున్నావా - పొద్దంత వెలుగుతో...
పొద్దు మునిగేవరకు - ముద్దుల పొద్దా...
పొద్దల్ల పాటుతో - మాసద్దా...
పుడమి నందు పుట్టాము - శ్రమ కోరి
శ్రమలుతోను - పుణ్యానికేగి
సట్టెలతో సల్లంది - ఉట్టెలతో పట్టుకొని
పొద్దుటేళ గూడిడిచి - బయవెళ్ళేము
మల, మల - ఎండలోన
చెమటలతో - ఎంతైన
తప్పదు సుమా...
ఈ పాటు?
నడుచును సుమా...
మా తోటు?
ఎగుడు, దిగుడు కొండైనా...
బండ బరువు లావైనా...
పనిభారం - మాదే కాదా?
సూర్యస్వామి...
సూర్య దేవ...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : ద్వాదశి రా.7.49; మఖ రా.2.16; వ.మ.2.00 ల 3,38,

ఆదివారం 03-10-2021

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి.

**వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం.

**మిధునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు.

**కర్కాటకం** : మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపా రాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి.

**కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది.

**తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురో భివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధిక మిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశా జనకం.

**వృశ్చికం** : స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదు ర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవు తారు.

**ధనుస్సు** : స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. **మకరం** : మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయా లేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు.

**కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్య క్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది.

**మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. స్థిర చరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు.

# రసరమ్యం...రాఘవేంద్ర చరితం

## సంకీర్తన

శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయనా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రీత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్తప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్ర దాయం కూడా సమర్ధిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘ వేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్నభట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లిదండ్రులుపెట్టిన పేరు వెంకట నాథుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాధునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాధుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.

సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్యపోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకటనాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీం ద్రులను బాగా ఆకర్షించాయి.వయోభారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాధుని ఒకరోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది. రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయట పెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకటనాథుడు. గురువుగారి కోరికను తీర్చలేకపోతున్నందుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరు కున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.



# గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకోవాలి

## ఎంపీపీ బోకం సూర్యకుమారి



సబ్బవరం : ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ బోకం సూర్య కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం గాంధీ మహాత్ముని 152 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకలకు ఎంపీపీ బోకం సూర్య కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్ముని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. గాంధీ మహాత్ముడు దేశానికి శాంతియుతంగా స్వాతంత్రం తీసుకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో షేక్ బాబురావు, జిల్లా విఆర్వో సంఘ అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధ రామకాసు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోటన రాము, బోకం రామా నాయుడు, వైస్ ఎంపీపీ దాడీ సూర్య వెంకట ఝాన్సీలక్ష్మి రాణి, సబ్బవరపు నారాయణమూర్తి, ఎంపీటీసీ లు చొక్కాకుల గోవింద, బైలిపూడి దేముడు బాబు, సింగంపల్లి శ్రీనివాసరావు, బోకం బాలు ,కర్రీ అప్పారావు, జి చైతన్య, సరగడం రాము, ఎడ్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మహోన్నతుడు మహాత్మా గాంధీ



గాజువాక : పెదగంట్యాడ వికాస్ నగర్ లో గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 65 వ వార్డు కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంజిత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ దొమ్మేటి రమణరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొని యాడారు. అనంతరం వచ్చిన ప్రజలకు రమణ రావు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో గొం దేశి అప్పారెడ్డి, డి.వి.ఎస్. ప్రకాష్ రాజేశ్వర్ రెడ్డి, మణికంఠ, కామేశ్వరరావు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

1) Tender Notice No.44/2021-22/EE-II/ DB, Dt:28-09-2021
Number of works : 19, Value of works(ECV) : Rs.2,68,39,937.18
Tender Opening Date : 28-09-2021 Closing Date : 04-10-2021
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-II Cell No.9948525297 For Commissioner

2) Short Tender Notice No.35/2021-22/E.E-III/ DB, Dt:29-09-2021
Number of works : 1, Value of work(ECV) : Rs.1.20 Lakhs
Tender Opening Date : 29-09-2021 Closing Date : 07-10-2021
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE III Cell No.9912223238 For Commissioner

# అప్పన్న ను దర్శించుకున్న మంత్రి అవంతి

## లోక కళ్యానార్థం నృసింహ హెూమం జరపాలి: మంత్రి



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామిని రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు అవంతి శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారుసింహగిరి చేరుకున్న వీరికిఆలయ అధికారులు వేద మంత్రాల నడుమ ఘన స్వాగతం పలికగా స్వామివారి దర్శనా నంతరం కప్ప స్తంభం వద్ద ఆలింగనం చేసుకున్నారు దేవస్థానం అధికారులు మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఈఓ సూర్యకళ అర్చకులతో మంత్రి అవంతి శ్రీనివాస్ చర్చించారు. గోవుల విషయంలో వేద పండితులతో చర్చించి నిర్ణయం తీసు కోవాలని ఈఓకు మంత్రి సూచించారు. లోక కళ్యాణం కోసం నృసింహ హెూమం జరపాలన్నారు.

# మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దాం..

## ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్..

## వివేకానంద సంస్థలో..పలు సేవా కార్యక్రమాలు..



విశాఖపట్నం : మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దాం అని.. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ పిలుపునిచ్చారు.. విశాఖ, వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థలో..

గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా.. విద్యార్థులకు.. పుస్తకాలు, జామెంట్రీ బాక్స్ లు, మిఠాయిలు అందజేశారు. వృద్ధులకు.. దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు.. గాంధీ,శాస్త్రీ చిత్రపటాలకు డాక్టర్ జహీర్ అహ్మద్, మక్సూద్ అహ్మద్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు

# ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 6 లక్షల 74 వేల రూపాయలు చెక్కుల పంపిణీ



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, సిమ్మి నాయుడు

చోడవరం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి మంజూరైన 6 లక్షల74 వేల రూపాయల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదగా శుక్రవారం రాత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, గాడి అప్పారావు, ఓరుగంటి నెహ్రూ, శ్రీరమ్ రెడ్డి వెంకటరమణ, వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి ఘన నివాళి అర్పించిన పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి



పాడేరు : గాంధీ జయంతి సందర్భంగా శనివారం గౌరవ శాసనసభ్యులు పాడేరు నియోజకవర్గం కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు తమర్భ నర్సింగరావు, హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియంలో, గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ మహాత్మ గాంధీ స్వతంత్రం రావటానికి ఎంతగానో కృషి చేశారని, వారి సేవలు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## గాంధీ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు



గొలుగొండ : గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా హైస్కూల్ ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి వెంకట గిరిబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన అనంతరం బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు జగన్ పాలనలో పూర్తి స్థాయిలో అమలు జరుగుతుందన్నారు. ఇదేవిధంగా బాపూజీ ఆశయాలను నెరవేర్చ డంలో స్థానిక సంస్థలో విజయం సాధించిన ప్రజాప్రతినిధుల కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఏసి చైర్మన్ లెక్కల సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగేంద్రకుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ చింతల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అధ్వర్యంలో గాంధీజీ జయంతి

భీమునిపట్నం : మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా మంత్రి అవంతి క్యాంపు కార్యాలయం పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే భీమిలి బీచ్ లో ఉన్నటువంటి మహాత్మా గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వైసీపీ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు కొండబాబు, కదిరి ఎల్లాజీ మైలపల్లి లక్ష్మణరావు, వాసు పల్లి ఎల్లాజీ రావు (రంగ),గొరపల్లి సన్యాసిరావు, ఆర్.ప్రభాకర్ నాయుడు ,భాగం గోపాలరావు, గౌరి నాయుడు, బోని సంజీవరావు, ఎ. సూర్యప్రాశరావు, దుర్గారెడ్డి పాల్గొన్నారు.

# విశాఖ ఏజెన్సీలో విస్తరిస్తున్న నేను సైతం సేవా కార్యక్రమాలు



ట్రైసైకిళ్లు అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో నేను సైతం చారిటబుల్ పౌండేషన్ సేవా కార్యక్రమాలు విస్తరిస్తున్నాయి. ఈ మేరకు శనివారం మరో మూడు ట్రై సైకిళ్లను నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ పంపిణీ చేశారు. కొయ్యూరు మండల పరిధిలో ఉన్న దొడ్డవరం గ్రామానికి చెందిన చెదల శివమణికి ట్రై సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు వీల్‌చైర్, ట్రైసైకిల్, చేతి కర్రలు, వినికిడి మిషన్లు అవసరమైన వారు తమ దృష్టికి తీసుకువస్తే వారికి అవసరమైన ఉపకరణాలు అందజేస్తామన్నారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

నేను తేది 01-09-2021 దిన మధురవాడ నుండి PM పాలెం కు వెళ్ళుచుండగా నా బైక్ పై వెళుతుండగా దారి మధ్యలో నా బ్యాగు నుండి రెండు ఒరిజినల్ దస్తావేజులు అనగా మా తండ్రి గారు రాకుర్తి లేటు సాంబశివరాజు గారు నా పేరున అనగా రాకుర్తి ప్రతాప్ రాజు పేరున వ్రాయించిన
1. రిజిస్టర్ దస్తావేజు నెం.1503/2005 of భీమడోలు S.R.O పశ్చిమ గోదావరి జిల్లా. మరియు నా సోదరుడు రాకుర్తి జగదీశ్‌రాజు పేరున వ్రాయించిన 2. రి॥ దస్తావేజు నెం 1502/2005 of భీమడోలు S.R.O పశ్చిమ గోదావరి జిల్లా. అను ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి.

కావున ఎవరికైనా దొరికిన తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
రాకుర్తి ప్రతాప్‌రాజు
S/o. లేటు సాంబశివరాజు
D.No.9-2-9/2, MIG 1/3
పిఠాపురం కోలనీ,
విజయభాను ప్రెస్ దగ్గర,
విశాఖపట్నం.
సెల్ నెం : 9866622419

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**S.O.P.20/2021**

Between :
**1)** Smt. Usha Rani Nukala
**2)** Dr. Nandagopal Pothula
**3)** Pothula Subha
**4)** Pothula Dheeraj ... Petitioners
And
Nil ... Respondents

**GENERAL NOTICE**

General public are hereby informed that the above named petitioners filed the above S.O.P seeking the Hon'ble Court named above to grant succession certificate in their favour for transfer of HDFC equity shares of 1000 owned by their mother Late Balamani with HDFC Bank. The said matter stands posted to **22-10-2021** before the above said Court. General public are therefore hereby called upon to appear on **22-10-2021** in the above Court and submit his/her/their objections, if any to the above application. General Public are further informed that in case of his/her/their failure to do so, it will be construed that general public have no objection or whatsoever to the above numbered petition and permission will be accorded to the above named petitioners as prayed for transfer of the aforesaid shares in their favour.

**K. PRABHAVATHI,**
Advocate for Petitioners
G-6, A-Block, Ramalakshmi Estates, Pedawaltair,
Visakhapatnam, **Cell : 9440435309.**

**IN THE HON'BLE COURT OF THE ADDL. FAMILY JUDGE AT : VISAKHAPATNAM**
**O.P. 631/2020**

Between :
Palla Radhika ...Petitioner
And
Palla Sarath Babu @ Sarath Kumar ...Respondent

**NOTICE**

**To, The Respondent :**
**Palla Sarath Babu @ Sarath Kumar,**
S/o. P. Prudhvi Raj Kumar, Hindu, aged about 45 years, R/at. D. No.18/40, Tiruturi, Mettupalli Market, Siddipeta, Chennai, Tamilnadu State, Presently R/at. AVN College down, Kotha Road, Visakhapatnam.

Please take notice that the above named petitioner has instituted the above OP against you for divorce on the ground of cruelty and willful desertion and for other relief's and the same stands posted to **28-10-2021** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

(By Order of the Hon'ble Court)

**B.K.NAIDU,** Advocate
D.No.50-16-14/2, Seethammapeta,
Visakhapatnam-16, **Cell:9848077747**

**IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.No.619/2021**

**Between :**
**Pakalapati Appala Raju ...Plaintiff**
**And :**
**Neeli Sai Prasad ... Defendant**

**SUMMONS**

**To**
**Defendant**
**Neeli Sai Prasad S/o.Appala Murthy, Hindu, aged 35 years, working as Khalasi S&T Department, Employ No. 53164110320, East Coast Railway, Waltair Division, Visakhapatnam and residing at D.No. 21-30-9, Chengalaraopeta, Kotha Road, Visakhapatnam- 530001.**

Please take Summons that the above named plaintiff has filed the above suit against you for recovery of money, and the above matter is stands posted to **18-10-2021** for your appearance, on that day you are personally or through an Advocate attend before the Honourable Court at **10.30 a.m,** in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**Sayyed Abdul Razak,**
**Advocate,**
**D.No.31-33-19, Opp Ashoka Restarent,**
**Leelamahal Up Road,**
**Narayana Street, Dabagardens,**
**Visakhapatnam-530 020**
**Cell : 98852 40837**

**IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**I.A. No.100/2021 IN O.S. No.619/2021**

**Between :**
**Pakalapati Appala Raju ...Petitioner/Plaintiff**
**And :**
**Neeli Sai Prasad ...Respondent/ Defendant**

**NOTICE**

**To**
**Defendant/Respondent**
**Neeli Sai Prasad S/o.Appala Murthy, Hindu, aged 35 years, working as Khalasi S&T Department, Employ No. 53164110320, East Coast Railway, Waltair Division, Visakhapatnam and residing at D.No. 21-30-9, Chengalaraopeta, Kotha Road, Visakhapatnam- 530001.**

Please take Notice that the above named Petitioner/plaintiff has filed the above suit against you for recovery of money, and also filed a petition under Order 38 Rule 5 of C.P.C. for attachment of your retirement benefits before judgment and the above matter is stands posed to **18-10-2021** for your appearance, on that day you are personally or through an Advocate attend before the Honourable Court at **10.30 a.m,** in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

**Sayyed Abdul Razak,**
**Advocate,**
**D.No.31-33-19, Opp Ashoka Restarent,**
**Leelamahal Up Road,**
**Narayana Street, Dabagardens,**
**Visakhapatnam-530 020**
**Cell : 98852 40837**

**IN THE HONOURABLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.49/2020 I.A.16/20**

**1.Smt. Sesetti Naga Krishnaveni**
**2. Sesetti Tirumala Venkata Shiva Ramakrishna ...Plaintiffs**
**And:**
**1.Smt. Potnuru Indira**
**2. Smt. Chintada Varalakshmi (Proforma Party) ...Defendants**

**NOTICE**

**To**
**1.Smt. Potnuru (Pinninti) Indira D/o. Potnuru Appa Rao W/o Kali Prasad, Hindu, age 43 years, Flat No.504 in Fourth Floor, E.Y.Residency, D.No.24-136/19, Padmavathi Nagar, LIC Layout, Simhapuri Colony, Vepagunta, Visakhapatnam.**
**2. Smt Chintada Varalakshmi, W/o.Chintada Narayana Swamy, Hindu, age 44 years, Flat No.102, D.No.39-22-26/4/1, Samptha Residency, Madavadara, Kalinga Nagar, Visakhapatnam-530 007. (Proforma Party)**

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you and the matter stands posted for your appearance. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **20-10-2021 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the matter will be heard and determined in your absence basing on the material available in the court.

**M.APPA RAO**
**D.PRASAD**
**Advocates**
**Visakhapatnam**
**Cell No: 9885111921**

**IN THE HONOURABLE COURT OF THE JUDGE FAMILY COURT CUM V ADDITIONAL JUDGE AT VISAKHAPATNAM.**
**FCOP 256/2021**

**Between :**
**TULASI VENKATA NAGA SAI DEEPTHI AMMU ...Petitioner**
**And :**
**ODURI HANUMAN VEERA VENKATESWARA RAO ...Respondent**

**NOTICE**

**To**
**Oduri Hanuman Veera Venkateswara Rao**
**S/o. O.Satyanarayana, Hindu, 38 yrs, R/o. Flat No.202, Sai Maharaja Heights Apartments, Ravinagar, Naidu Thota, Behind Bhashyam School, Pendurthi, Visakhapatnam-47.**

Please take notice that the above named petitioner has instituted the above case against you and the same stands posted to **08-10-2021** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**M.GOWTHAMI**
**Advocate**
**Visakhapatnam.**
**Cell : 9642020862**

# న్యాయ సేవల పట్ల అవగాహన కార్యక్రమాలు






విశాఖపట్నం : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా 45 రోజులు న్యాయ సేవల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అవధానం హరి హరనాధ శర్మ తెలిపారు. అక్టోబర్ 2 నుండి నవంబరు 14 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. శనివారం ఉదయం వారు జిల్లా కోర్టు ఆవరణ లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు ప్రసంగిస్తూ లీగల్ సర్వీసెస్ అథారిటీ గ్రామాలలో కార్యక్రమాలను నిర్వహించి పేద వర్గాలకు న్యాయ సేవలను అందించాలన్నారు. అక్కడి భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలన్నారు. అక్కడి ప్రజల మధ్య సామరస్యాన్ని పెంపొందించాలన్నారు. న్యాయ శాస్త్ర విద్యార్థులందరూ తప్పకుండా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనిసేవలు అందించాలని సూచించారు.అంతకు ముందు ఢిల్లీ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. కె.వి. బులి కృష్ణ,, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. ఎమ్. రెడ్డి,, బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ కె. రామ రావు,, బార్ కౌన్సిల్ మెంబర్లు,, ఎన్. జి. ఒ సంస్థల ప్రతినిదులు,, లా విద్యార్థులు,, పారా లీగల్ వాలంటీర్లు,, పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

## మహాత్ముడు జయంతి వేడుకల్లో మంగమ్మ



మధురవాడ : గాంధీ జయంతి సందర్భంగా మహా విశాఖ 7 వ వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ మిథిలాపురి వుడా కాలనీ లో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అహింస అనే ఆయుధంతో దేశానికీ స్వతంత్రం అందించిన మహాత్ముడని కొనియాడారు. అనంతరం కొత్తగా మంజూరైన పెన్షన్లు లబ్దిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పిళ్లా వెంకట రావు, పిళ్లా నరసింగరావు, పోతిన సొంపాత్రుడు, కానూరి అచ్యుత రావు, నాగోతి సూర్య ప్రకాష్, పోతిన బాలాజీ రావు, పీస చిన్నారావు,పోతిన నాయుడు, మండ రమేష్, భాస్కర్ రావు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అలాగే 5 వ వార్డు కార్పొరేటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహాత్ముడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించి సత్యం,న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారని టిడిపి జిల్లా కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు.

కార్యక్రమంలో నమ్మి శ్రీను, జోగేశ్వరపాత్రో,నమ్మి రమణ, అప్పలస్వామి, దాసరి గోవింద్ నరేంద్ర,ఈయ్యపునాయుడు, లచ్చి బాబు,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహత్ముని సేవలు చిరస్మరణీయం




కంచరపాలెం : బారత దేశంలో వందల ఏళ్ల తెల్ల వాడి పాలనకు చరమగీతం పాడి కోట్లాది అఖండ భారతావనికి స్వాతంత్ర్యం అందించిన మహత్ముని సేవలు చిరస్మరణీయం జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ అన్నారు .ఈమేరకు గాంధీ జయంతి ని పురష్కరించుకొని శనివారం పార్వతి నగర్ వద్ద నున్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ముక్యమంత్రి వైయస్ జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు ఈదుల రామరావు , రామాలక్ష్మి , ఎల్ .ఎన్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ చూపిన మార్గంలో పయనించాలి



కంచరపాలెం : గ్రామ స్వరాజ్యం కోసం దేశం, రాష్టం పునరంకితం కావాలని అదిశగా బాపూజీ చూపిన మార్గంలో పయనించాలని జీవీఎంసీ 53 వ వార్డు బీజేపీ వార్డు అద్యక్షుడు బి.గోపాలరావు కోరారు. ఈమేరకు గాంధీ జయంతి వేడుకలను పురష్కరించుకొని శనివారం వార్డు పరిధి పంజాబ్ హొటల్ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళ్ళులర్పించారు .గాంధీ భారత దేశాన్ని స్వతంత్రం వైపు నడిపిన గొప్ప దర్శనికులని కేశవ కొనియాడారు. గ్రామ స్వరాజ్యం కోసం దేశం, రాష్టం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. గాంధీ చూపిన అహింసా మార్గంలో నడవాలని విజ్ఞ్యప్తి చేసారు. కార్యక్రమంలో జి.ఎస్ రవి నాయిడు , కాళ్ళ ఆదిబాబు , లక్ష్మి సతివిక .శారద , జి.ఎస్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల పది నుండి శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు



భీమునిపట్నం: భీమిలి -తగరపువలస రోడ్ లో ఉన్న శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి ఆలయములో స్వామివారి 2021 వ సంవత్సరం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రిక ను ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, మరియు తాతాజి, ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, వారి చేతుల మీదుగా ఆవిష్క రించారు. తృతీయ వార్షిక బ్రహ్మో త్సవాలు తేదీ. 17-10-2021 (ఆదివారం) నుండి 22-10-2021. (శుక్రవారం) వరకు జరుగునని తెలిపారు.

కావున భక్తులందరూ కోవిడ్-19 నియమాలు పాటిస్తూ విధిగా మాస్క్ ధరించి బ్రహ్మో త్సవాల్లో పాల్గొనాలని కోరారు.

## జాతిపిత మహాత్మాగాంధీ 152వ జయంతి వేడుకలు



ములగాడ : బి సి రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద మారుపూడి పరదేశి ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాతిపిత మహాత్మాగాంధీ 152వ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య విచ్చేసి మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి అహింసామార్గంలో స్వాతంత్ర్యం సముపార్జించిపెట్టిన సత్యాగ్రహ సేనాని మన జాతిపిత మహాత్మాగాంధీ అని, తన జీవితాన్నే ప్రయోగశాలగా మార్చుకుని సత్యశోధన చేసిన మహా జ్ఞాని బాపూజీగా భారతీయుల అభిమానం చూరగొన్న మహనీయుడని కొనియాడారు. భారతదేశాన్ని బానిసదేశంగా ఏలిన బ్రిటిష్‌వారి వెన్నులో వనుకు పుట్టించి చివరికి వారిచేతే కాకుండా ప్రపంచ దేశాలతోనే కొనియాడబడిన ఆయన ఆశయ సాధనకు మనందరం కృషిచేయాలని అందుకే ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం కోసం సచివాలయ వ్యవస్థకి, గ్రామ/వార్డు వాలింటరి వ్యవస్థకు శ్రీకారంచుట్టి అన్ని సంక్షేమ పథకాలు,పౌర సేవలు ప్రజల ముంగిటకు అందేలా చేసి ప్రపంచ దేశాలకు మన ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మారుపూడి పరదేశి, మంత్రి రాజశేఖర్, కొయ్య భారతి, గొం దేశి మహేశ్వర్ రెడ్డి, పల్లా చిన్ని తల్లి, గంట్యాడ గురుమూర్తి గొం దేశి శ్రీనివాస్ రెడ్డి ( బుజ్జి ), ధర్మల శ్రీనివాస్ రెడ్డి ,ఈగలపాటి యువ శ్రీ, మంత్రి మంజుల, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ గోవింద్, గొం దేశి రమణారెడ్డి, కాకినాడ పెంటారావు, పల్లా పెంటారావు, ఉమా, కల్పన, ఆదిలక్ష్మి, మేరీ సుమన, ప్రభాకర్, వాసు, ధర్మపురి చక్రి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కి ట్రయిల్ రన్ ప్రారంభించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం: కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో చెత్త నుండి విద్యుత్ చేయుటకు మొదటి విడతగా ట్రయిల్ రన్ చేయుటకు వ్యర్థాలను లోనికి పంపిన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన. శనివారం ఆమె కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని జిందాల్ కంపెనీ లో చెత్త నుంచి విద్యుత్తు తయారుచేయుటకు మొదటి ఘట్టంగా ఐదు వందల టన్నుల వ్యర్థాలను పంపించారు. విద్యుత్ ఉత్పత్తి మిషనరీ సామర్థ్యం, వాటి పనితీరు దృష్టిలో పెట్టుకొని ట్రయిల్ రన్ చేస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ జిందాల్ కంపెనీ ప్రతినిధులతో ప్రతి నెల సమావేశమై విద్యుత్ ప్రాజెక్టును తరగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో విశేష కృషి చేశారని, దాని ఫలితంగా అనుకున్న కాలం కంటే ముందుగానే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతంలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించుటకు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు గణేష్ బాబు, జిందాల్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రగతి వారధులు జర్నలిస్టులు

### - సమాజ సేవకు దిక్సూచి మీడియా

### -వి.జె.ఎఫ్. స్పోర్ట్సు మీట్ లో పోర్టు చైర్మన్ రామ్మోహన్ రావు



విశాఖపట్నం:సమాజానికి మీడియా దిక్సుచిగా వ్యవహరిస్తుందని విశాఖ పోర్టుట్రస్ట్ చైర్మన్ కె. రామ్మోహన్ పేర్కొన్నారు. పోర్టు గ్రౌండ్స్లో సి.ఎం.ఆర్. ఇంటర్మీడియా స్పొర్టు మీట్లో భాగంగా శనివారం ఉద యం "ఆంధ్ర ప్రభ - విజ్.ఎఫ్ జట్ల మధ్య క్రికెట్ పోటీని ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చక్కని వార్తా విశ్లేషణలు ద్వారా దేశ ప్రగతికి జర్నలిస్టులు వారధులుగా నిలుస్తున్నారన్నారు. సానుకూల దృక్పథంతో, విశ్లేష కొత్మక కథనాలను విస్తృతంగా అందిస్తూ మీడియా బాధ్య తను చాటి చెప్పాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజ రైన హెచ్.పి. సి.ఎల్. హెచ్.ఆర్. విభాగ జనరల్ మేనేజర్ నగేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల మన ప్రతిభను ప్రోత్సహించ డానికి విజెఎఫ్ చేస్తున్న క్రిషి ప్రశంస నీయమైన దన్నారు. విజెఎఫ్, హెచ్.పి.సి.ఎల్. క్రికెట్ జట్లలో అతి త్వరలో ఒకరోజు స్నేహ పూర్వక పోటీని నిర్వహిస్తామన్నారు. విజెఎఫ్, అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, సోడిశెట్టి దుర్గారావులు మాట్లాడుతూ నీడా, సాంస్కృతిక, సేవా రంగాల్లో విజెలిఫ్ నగరంలో తగిన పాత్రను పోషిస్తూ మీడియా సోదరులను ప్రోత్సహిస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో విజెఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్, దుర్గారావులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తామ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. విద్య, వైద్యంతో పాటు క్రమం తప్పకుండా రాష్ట, జిల్లా స్థాయి ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లు నిర్వహించిన ఘనత విజెఎఫ్‌కే దక్కుతుందన్నారు.

దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమ సంఘాలకు ఆదర్శవంతంగా విజెఎఫ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఉమాశంకర్‌బాబు, నాగబొయిన నాగేశ్వరరావు,పైల భాస్కరరావు సభ్యులు దొండా గిరిబాబు, ఎంఎస్ఆర్ ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, ,పైలా దివాకర్, శేఖర్ మంత్రి,డేవిడ్‌రాజు,గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక లో కె.ఎల్.ఎం షాపింగ్ మాల్ పారంభం

## - సందడి చేసిన ఉప్పెన హిరో వైష్ణవ్ తేజ్, హిరోయిన్ కృతి శెట్టి



గాజువాక : పాతగాజువాక కూడలి లో కె.ఎల్ ఎం షాపింగ్ మాల్ ను ఉప్పెన హిరో వైష్ణవ్ తేజ్, హిరోయిన్ కృతి శెట్టిలు ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం లో ఉప్పెన హిరో వైష్ణవ్ తేజ్ , హిరోయిన్ కృతి శెట్టిలు సందడి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమను తెలుగు ప్రేక్షకులు అశ్వీరధించి, తమ సినిమాలను విజయవంతం చేయాలని కోరారు. షాపింగ్ మహల్ నిర్వాహకులు కళ్యాణ్ మాట్లాడుతూ ఈ షాపింగ్ మాల్ 18వ షాపింగ్ మాల్ అని దీన్ని గాజువాక లో ప్రారంభించడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. కెఎల్ఎం షాపింగ్ మాల్ అత్యంత పోటీ నిండిన వస్త్ర రంగంలో విభిన్న రంగులలో లభించే వస్త్రాలు దొరికే స్టోర్ అని అన్నారు.ఫ్యాన్సీ చీరలు ,డిజైనర్ చీరలు ,ఎంబ్రాయిడరీ చీరలు, కుర్తిలు, డ్రెస్ మెటీరియల్స్ ,రెడీమేడ్ దుస్తులు అన్ని షాపుల్లో కన్నా కె .ఎల్. ఎం ఫ్యాషన్ మాల్లో వన్ ప్లస్ వన్ ఆఫర్ ఉంటుందని మాల్ యజమాని కళ్యాణ్ అన్నారు.

హిరోయిన్ కృతి శెట్టి మాట్లాడుతూ కె.ఎల్.ఎమ్ ఫ్యాషన్ షాపింగ్ మాల్ లో వస్త్రాలు అన్నీ చాలా రంగు రంగుల కలర్స్ చాలా బాగున్నాయని, కాంచీపురం చీరలకు ఒక ప్రత్యేకమైన కాంచీపురం వల్లి గా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రేట్లు అన్నిటి కన్నా తక్కువగా ఉన్నాయని అన్నారు. హీరో వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ గాజువాకలో 18 షాపు మాతో ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని వస్త్రాల నాణ్యతలో కె.ఎల్.ఎమ్ ఫ్యాషన్ షాపింగ్ మాల్ మించినది ఏమి లేదని అన్నారు. షాపు యజమాని కళ్యాణ్ మాట్లాడుతూ కస్టమర్ దేవుళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పు మా 18వ షాపింగ్ మాల్ పెట్టడం అదృష్టమని మా నమ్మకమే ఈ స్థాయికి వచ్చామని అన్నారు. పండగ వేళల్లో మాత్రమే ఆఫర్లు ఇచ్చే షాపులా కాకుండా మా కె. .యల్ .యం. ఫ్యాషన్ షాపింగ్ మాల్ లో 365 రోజులు ఆఫర్లు ఉంటాయని దానికి తగ్గట్టుగా కొత్త కొత్త డిజైన్ లో ఏర్పాటు చేసి కస్టమర్లకు అనుకూలంగా ఉండే విధంగా ధరలు నిర్వహిస్తామని అన్నారు. ఈ మాల్ ప్రారంభోత్సవంలో అభి మానులు కస్టమర్లు గాజువాక వైసీపీ నాయకులు తిప్పల దేవన్ రెడ్డి కార్యకర్తలు పాల్గోన్నారు.

### వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘ అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ 152వ జయంతి వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన ఈరోజు మన జాతిపిత మహాత్మా గాంధీ గారి 152వ జయంతి వేడుకలు సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం ఉపాధ్యక్షులు మరియు 35 వ వార్డు కార్పొరేటర్ అయినటువంటి విల్లూరి భాస్కర్ రావు, అలాగే సీనియర్ బీసీ నాయకులు ఎం జగదీశ్వర రావు హాజరయ్యారు ముఖ్య అతిథులు చేతులమీదుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది మిగిలిన సభ్యులందరూ పుష్పాలతో నివాళులర్పించారుఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు భారతదేశం యొక్క చరిత్ర ప్రపంచాన్ని చేశారని శాంతి సహనం ఆయన ఆయుధాలని త్యాగానికి ఆయన నిర్వచనాన్ని కొనియాడారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న భాస్కర్ గారు మాట్లాడుతూ గాంధీజీ గారు కలలుగన్న గ్రామస్వరాజ్యం నేడు జగనన్న తో సాధ్యపడిందని పూజ్య బాపూజీ అడుగుజాడల్లో నేటితరం అంతా నడుచుకోవాలని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కోట రమేష్ కండి పిల్లి నర్సింగరావు కె మధుసూదన్ కొయ్య రామకృష్ణ సిటీ మోటార్స్ వెంకటేశ్వరరావు కర్రీ రాము బి లక్ష్మి సత్యనారాయణ చారి బీ రమేష్ రామ్ దేవ్ ఈ రాజు రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అహింసా మూర్తి స్ఫూర్తితో సాగుదాం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : స్వాతంత్ర్య సముపార్జనకోసం దేశప్రజలను ఏకతాటిపై నిలపి అహింసయే ఆయుధంగా పోరాటం చేసిన జాతిపిత మహాత్మగాంధీజీ త్యాగాన్ని యువత స్మరించుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాం తాలు, తత్వం నేటికీ మనకు ఎంతో ఉప యుక్తంగా నిలుస్తున్నాయన్నారు. దశాబ్దాలు గడచినా ఆయన సిద్ధాంతాలు దేశ అభివృద్ధికి దోహదకారిగా నిలవడం ముదావహమన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.సుమిత్ర, టి.శోభశ్రీ,వై.రాజేంద్ర ప్రసాద్, కె.విశ్వేస్వర రావు, డీన్‌లు ఆచార్య టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, కె.బసవయ్య, ఎన్.కిషోర్ బాబు, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, ఆచార్యులు,విద్యార్థులు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపూజీ ఆశయ సాధన కు యువత కృషి చేయాలి



ములగాడ : అహింసాయుతంగా భారత మాత దాస్య శృంకణాలను తెంచి, బ్రిటిష్ సామ్రాజాన్ని గడగడ లాడించి దేశానికీ స్వాతంత్రయ సము పార్జనలో కీలక పాత్ర ను వహించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, అటువంటి మహాత్ముడి ఆశయ సాధన కు యువత కృషి చేయాలని విశాఖ సిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యమ్ .డి అష్రాఫ్ షరీఫ్ అన్నారు. 61 వ వార్డులో విశాఖ సిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యమ్ .డి అష్రాఫ్ షరీఫ్ ఆధ్వర్యంలో శనివారం గాంధీ జయంతి వేడుకను ఘనంగా చేయటం జరిగినది. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేయటం జరిగినది. ఈ సందర్బంగా విశాఖ సిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యమ్.డి అష్రాఫ్ షరీఫ్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం ఆయు ధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన జాతిపిత మహాత్మాగాంధీ అని అటువంటి మహనీయుడు ఆశయ సాధనకు మనమంతా పాటు పడాలని కోరారు. అనంతరం మితా యిలు పంచటం జరిగింది. ఈ కార్యక్రమానికి సురుపల్లి మరియ దాసు, యమ్ డి రజియా బేగం, హస్సన్ యూత పాల్గొన్నారు.

### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కొయ్యూరు : కొయ్యూరు మండల వైసిపి అధ్యక్షులు జల్లి బాబులు అధ్యక్షతన జాతిపిత మహాత్మగాంధీ 152వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్, వైస్ ఎంపిపి అప్పన వెంకటరమణ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ భారతదేశానికి అహింసామార్గంలో స్వాతంత్రం సముపార్జించిపెట్టిన సత్యాగ్రహ సేనాని మన జాతిపిత మహాత్మగాంధీ అన్నారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి గాంధీజి కలలగన్న స్వరాజ్యం కోసం సచి వాలయ వ్యవస్థకి, గ్రామమ, వార్డు వాలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారన్నారు.

# ఎన్టీపీసీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకులు

## ముఖ్య అతిథిగా దివాకర్ కౌశిక్ హాజరు




పరవాడ:నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్టీపిసి) దిపాంజలి నగర్ లో గాందీ జయంతి వేడుకులు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సిజిఎమ్ దివాకర్ కౌశిక్ సిజిఎమ్ శ్రీవాత్సవ్ హజరై వీళ్ళు చేతులుమీదగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము వక్తలు మాట్లా డుతూ భారత స్వాతంత్ర్యంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ పాత్రను గౌరవించారు. గాంధీ జయంతి భారతదేశంలో 2 అక్టోబర్ 1869 న జన్మించిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే జాతీయ పండుగ అని అన్నారు. ఇది ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 న జరుపుకుంటారు మరియు ఇది భారతదేశంలోని మూడు జాతీయ సెలవు దినాలలో ఒకటి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎమ్ లు హెచ్ ఒడిలు మరియుయూనియన్, అసోసియేషన్ మరియు వెల్ఫేర్ బాడీల నుండి ప్రతినిధులు తథితర్లు పాల్గోన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవాగుణం అభినందనీయం

## - ఎమ్మెల్యే గణబాబు




ములగాడ : కన్నవారిని, ఉన్న ఊరిని, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేసి వాటి రుణం తీర్చుకోవాలనే ఆలోచన చాలా గొప్పదని విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు(గణబాబు) అన్నారు. స్థానిక మల్కాపురం ప్రకాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు (1993-1994), ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంగం సహకారం తో శనివారం ఏర్పాటు చేసిన మెగా వైద్యశిభిరాన్ని ఎమ్మెల్యే విశిష్ట అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ సాధారణంగా పాఠశాల విద్యను పూర్తిచేసుకున్నవారంతా ఉన్నత చదువుల అనంతరం వారివారి వ్యక్తిగత జీవితాలలో నిమగ్నమై ఉంటారని, కానీ అందుకు భిన్నంగా ఏళ్ళు గడుస్తున్నా తమ స్నేహబందాన్ని కొనసాగిస్తూ తాము చదువుకున్న పాఠశాలను, నడయాడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఐక్యంగా ముందుకు సాగుతున్న ప్రకాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులను సేవా గుణం అభినందనీయమని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులు పిహెచ్సీలలో అందుబాటులో లేని కంటి,దంత,స్త్రీల వైద్య సేవలను ఈ శిబిరంలో అందుబాటులో ఉంచటం స్థానిక ప్రజలకు మరింతగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ జిల్లా విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ జి స్వరూపారాణి మాట్లాడుతూ తమ బాల్య స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ ఆనందోత్సాహాలలో మునగాల్సిన పూర్వవిద్యార్థుల మదిలో సేవ చేయాలనే ఆలోచన రావటం అభినందనేయమైతే ఆ ఆలోచనకు కార్యరూపమిచ్చి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులను ఒకే వేదికపై చేర్చి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం పొందటం ఆనందంగా ఉందన్నారు. ఆస్తులు లేకపోయినా ఆరోగ్యం ఉంటే చాలు అనుకునే ప్రస్తుత భయంకర పరిస్థితుల్లో ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉండేలా విభిన్న వైద్య సదుపాయాలను శిబిరంలో ఉంచి తద్వారా ఎందరికో ఆరోగ్యప్రదాతలుగా మారిన ప్రభుత్వ పాఠశాల పూర్వవిద్యార్థుల బృందం మరింత మంది పూర్వ విద్యార్థులకు ఆదర్శమని అన్నారు. వృందా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ %డ% క్యాన్సర్ రిసెర్చ్ సెంటర్, కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి సోమేశ్, కాకి పోలిరెడ్డి, నీలాపు జోజిబాబు, సర్వసిద్ది శ్రీలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి సత్యన్నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురిపిల్లి మరియదాసు, మల్కాపురం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, వైద్యులు క్యాన్సర్ స్పెషలిస్ట్ వంశీదర్ పుట్రేవ్, డాక్టర్ భ్రమర, రోజా తదితరులు పాల్గొనగా అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# వైభవంగా సింహాద్రి నాధుని కి స్వర్ణ తులసీ దళ నిత్యకళ్యాణం సేవలు





సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఏకాదశి పురష్కరించుకుని శనివారం నాడు నిత్యసేవలు అయనటువంటి స్వామి కళ్యాణోత్సవం మరియు స్వర్ణ తులసీ దళ సేవలు వైదికులు వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేసి స్వర్ణ సంపెంగలతో అర్చన చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు వీరికి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఏకాదశి సందర్భంగా సాయంత్రం స్వామి వారికి తిరువీధి ఉత్సవం నిర్వహించారు.

# మహాత్మాగాంధీకి ఘన నివాళులర్పిస్తున్న

## జివియంసి 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : మహాత్మాగాంధీ అడుగు జాడల్లో మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం 75 సం లో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయలేకపోయారు కళ కళలాగే ఉన్న రోజుల్లో మన ముఖ్య మంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఆ కల సాకారం చేసేందుకు శ్రీకారం చుట్టారు గ్రామ స్వరాజ్యం లో భాగంగా ఇంటి ఇంటి కి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ వాలంటీర్ల ని పెట్టి ఇంటి వద్ద కే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేశారు ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది విమర్శలు చేసిన గ్రామ స్వరాజ్యం లో భాగంగా గ్రామ సచివాలయం లో ప్రత్యేక ప్రభుత్వ సేవలు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ సంపూర్ణ పోషణ అలాగే పిల్లలు పౌష్టికాహారం జగన్ అన్న గోరు ముద్ద అందుతుంద లేదనీ అడిగి మరీ తెలుసుకున్నారు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలుతీసుకుంటున్నా మనీ అన్ని వర్గాల వారికి హ్యూమనటి తొ స్వార్థం లేకుండా అందరికి సమాన హక్కులు కల్పించాలని సమాజానికి సమాన పరిపాలన అందిస్తున్నరాని మన ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి ఒక పెద్ద కొడుకు లాంటి వారు అని...

ఈ విధంగా పారదర్శకంగా పరిపాలన 75 సం ప్రజా స్వామ్యం లో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రంలో సుభిక్ష సంక్షేమ పరిపాలనా చేస్తున్నారు అని చెప్పారు.

మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ప్రజలు అందరూ కూడా చాల ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గాయత్రీ దేవి విద్యా సంస్థల ఛైర్మన్ కొణతాల శ్రీనివాస్, 35 వ వార్డు వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో గాంధీ జయంతిని పుర్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా లయన్స్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి లు రమేష్,గుర్రాజు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.అనంతరం స్దానిక పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పర్వత. జానకీదేవి, డొంకాడ. గిరి,నరహరిశెట్టి. ప్రకాష్, ఎం.నాగేశ్వర రావు, అడపా.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతి ముద్దుబిడ్డ మహాత్మాగాంధీ

- దేశ స్వతంత్రం కోసం భారతీయులందరిని ఒకతాటి పైకి తీసుకువచ్చిన మహానుభావుడు గాంధీజీ
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్



విశాఖపట్నం : దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు 30 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిన మహాను భావుడు మహాత్మా గాంధీజీ అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మహాత్ముని జయంతి సందర్భంగా జాతికి ఆయన సేవలను మంత్రి కొనియాడారు. స్థానిక పార్టీ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా ఇదే రోజు కావడంతో ఆయన విగ్రహానికి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాత్ముడు భారత జాతి ముద్దు బిడ్డ అని.. ప్రపంచం చరిత్రలో గాంధీజీ సేవలు నిలిచిపోతాయని అన్నారు. కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా జాతిని ఒక్కటి చేసి గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలతో భారతీయులలో చైతన్యం నింపిన మహాపురుషుడని అన్నారు. నెల్సన్ మండేలా సైతం బాపూజీని ఆదర్శంగా తీసుకున్నారని.. ప్రపంచంలో ఎందరో నేతలు గాంధీజీని ఆదర్శంగా తీసుకుని తమ దేశాలకు స్వాతంత్ర్యం సంపాదించు కున్నారని అన్నారు. అటువంటి మహనీయుడు పుట్టిన గడ్డపై మనమంతా పుట్టడం మన అదృష్టమని అన్నారు. జీవితంలో ప్రతిఒక్కరూ ఆయన ఆటోబయోగ్రఫీ చదవాలని.. భావితరాలకు ఆయన ఆశయాలను అందించాలని అన్నారు. గాంధీజీ మన విశాఖపట్నం, భీమిలీ ప్రాంతాల్లో పర్యటించడం మన అదృష్టమని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిజం చేసి చూపిస్తున్నారని.. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి.. వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. పరిశు భ్రత పట్ల గాంధీజీ అత్యంత శ్రద్ధ చూపేవారని అన్నారు. ఈక్రమంలోనే ఆయన జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన తీసుకురావడం.. మన పరిసరాలు పరిశుభ్రంగా



ఉంచుకోవడమే అందరి లక్ష్యం కావాలని అన్నారు. ప్రభుత్వమే ఇందుకు వాహనాలు సమకూరుస్తోందని అన్నారు. జీవీఎంసీ పరిధిలో 672 వాహనాలు పరిసరాల పరిశుభ్రత కోసం ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. అనంతరం.. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గురించి మాట్లాడుతూ.. దేశానికి ప్రధానిగా పనిచేసి పరిపాలనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. దేశానికి దార్శినికంగా నిలిచిన ఇద్దరు మహానుభావులు ఒకే రోజున జన్మించడం భారతీయుల అదృష్టమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకట కుమారి, ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ కమిషనర్ జి. సృజన, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జీవీ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ అహింసామార్గం ద్వారానే ప్రపంచ శాంతి

## గాంధీ 152వ జయంతి లో గీతం వైస్ ఛాన్సలర్



సాగర్‌నగర్ : వంద సంవత్సరాల క్రిందటి కంటే నేటి ప్రస్తుత యుద్ధ వాతావరణంలోనే గాంధీ అహింసా మార్గానికి అధిక ప్రాధాన్యత ఉందని, గాంధీ మార్గమే ప్రపంచానికి శాంతియుత పరిష్కారాలు చూపగలదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన మహాత్మా గాంధీ 152వ జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విలువలు క్షీణి స్తున్న ప్రస్తుత సమాజంలో ప్రతిభారతీయుడు గాంధీ నిజమైన వారసుడిగా తమను ప్రకటించుకోవాలంటే మానసికంగా పారదర్మకతతో వ్యవహరించాలన్నారు.గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసను మనస్ఫూర్తిగా ఆచరిస్తే సమాజంలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్ గాంధీ మహత్ముని సిద్ధాంతాలను, భావాలను ప్రచారం చేయడానికి, యువతలో అవగాహన కల్పించడానికి గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ద్వారా కృషి చేస్తున్నామన్నారు.

గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు మాట్లాడుతూ గాంధీ మార్గం నేడు ప్రపంచానికి అనుసరణీయంగా మారిందన్నారు. స్వరాజ్యం, స్వదేశీ అనే గాంధీ నినాదాలు భారతదేశాన్ని బలమైన శక్తిగా మార్చగలిగిన మార్గాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం స్కూల్ గాంధీయన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని, గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.శరత్‌చంద్రబాబు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎ.మోహన్, స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రంగస్థల కళాకారుల ట్రోఫీని ఆవిష్కరించిన మంత్రి అవంతి శ్రీనివాస్



మధురవాడ : మధురవాడ రంగస్థల కళాకారులు ఐక్య సంఘం నిర్వహించే ఉత్తరాంధ్ర పౌరాణిక ఏకపాత్ర మరియు వివిధ ఘట్టాల పోటీల ట్రోఫీని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ శనివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. శిల్పారామం జాతర లో అక్టోబర్ 5 , 6 తేదీల్లో నిర్వహించే ఈ పోటీలకు ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు సంబంధించిన కళాకారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ కళలు పౌరాణిక నాటక రంగం కళాకారులు కరోనా ప్రభావంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, వారిలోని కళకు జీవం పోసే విధంగా ఇలాంటి పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

ట్రోఫి ఆవిష్కరణ కార్యక్రమంలో మధురవాడ రంగస్థల కళాకారుల ఐక్య సంఘం అధ్యక్షులు పోతిన వెంకట రామారావు, నంది అవార్డు గ్రహీత వంకాయల మారుతీ ప్రసాద్, అచ్చమాంబ కన్స్ట్రక్షన్ అధినేత అల్లాడ వెంకట్రావు సీనియర్ పాత్రికేయులు కళాకారులు అద్దంకి సాంబశివరావు మధురవాడ రంగస్థల వ్యవస్థాపక అధ్యక్షులు పిళ్ళా రాంబాబు రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్ల సుజాత సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఈపీడీసీఎల్ లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం మహాత్మాగాంధీ 152వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సీతమ్మధారలోని కార్పొ రేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఏపీఈపీడీసీఎల్ సిఎండి కె.సంతోషరావు, సంస్థ డైరెక్టర్లు కె.రాజబాపయ్య, బి.రమేశ్ ప్రసాద్, డి. చంద్రం లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహం అనే ఆయుధాలతో మహాత్మాగాంధీ యావత్ ప్రపంచా నికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మహాత్ముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విధినిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో వినియోగదారులకు సేవలందించాలన్నారు. హెచ్ఆర్ డి చీఫ్ జనరల్ మేనేజర్ వి.విజయ లలిత అధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో

చీఫ్ జనరల్ మేనేజర్లు హెచ్.గోపాలరావు, ఎ.వెంకటేశ్వరరావు, పి.వి.రమణరావు, పి.ప్రభాక రరావు, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జానకి రామ్ రెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖపట్నం వై ఎస్ ఆర్ సి పి పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ మరియు విశాఖపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మరియు విశాఖపట్నం జిల్లా కోర్ కమిటీ అధ్యక్షులు జి.ఎన్ రెడ్డి.

# క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా (CLAP) నగరానికి గా టాప్ డ్రెస్ వాహనాలు రాక

విశాఖపట్నం : జగనన్న స్వచ్ఛ సంకల్పం క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చే చెత్తసేకరణ వాహనాలను అక్టోబర్, 2న గాంధీ జయంతి పురస్కరించుకొని విజయవాడ బెంచ్ కూడలి నుండి జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన, కార్పొరేటర్లు, ఉన్నతాధికారులు, ఇతర అధికారులుతో కలిసి వీక్షించారు.

ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మెరుగైన పారిశుధ్య నిర్వహణతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడమే నని పట్టణ ప్రాంతాలలో వినూత్న విధానాలు అమలు చేయడం ద్వారా సురక్షితమైన మరియు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు, సేవలు అందించడం క్లీన్ ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడం మేనని తెలిపారు. జివిఎంసి నగరాన్ని పరిశుభ్రతే ధ్యేయంగా ఆరోగ్యమైన నగరంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో పరిశుభ్రత ప్రగతికి సోపానంగా ఉండాలని, మన నగరానికి 672చెత్త తరలించే వాహనాలను మంజూరు చేయగా అందులో మొదటి విడతగా 200 వాహనాలు నగరానికి సాయంత్రానికి చేరుకుంటాయని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ రాష్ట్ర సీనియర్ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి విజేతలకు పతకాలు అందచేసిన పోర్టు చైర్మన్ రామమోహన్ రావు



విశాఖపట్నం : రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా బాక్సింగ్ ఛాంపియన్ షిప్ కొరకు 13 జిల్లాల నుండి 120 మంది బాక్సర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథులుగా పోర్ట్ చైర్మన్ రామమోహన రావు,14వ వార్డు కార్పొరేటర్ కటారి.అనిల్ కుమార్ రాజు హాజరై విజేతలకు బంగారు,వెండి పతకాలు అంద చేశారు. ఇందులో 12 మంది బంగారు పతకం సాధించారు. బంగారు మరియు వివిధ పథకాల సాధించిన విజేతలకు ఈ నెలలో 21వ తేదీ నుండి 27వ తారీఖు వరకు హర్యానా రాష్ట్రంలో హిసార్ నగర్ లో జరగబోవు జాతీయస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పంపించడం జరుగుతుంది..ఈ కార్యక్రమంలో SAI స్పోర్ట్స్ అకాడమీ ఇంఛార్జి సత్యనారా యణ,స్పోర్ట్స్ ఆఫీసర్ నాగభూషణం,ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు,స్టీల్ ప్లాంట్ శ్రీనివాస్, టెక్నికల్ చైర్మన్ నాగేశ్వరరావు, సాయి, ప్రసాద్,బాక్సింగ్ కోచ్ దుర్గారావు తిరుపతి, మానస పాల్గొన్నారు..



# ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్ విద్యాశాఖ కమిషనర్‌గా ఎం.వి.శేషగిరిరావు, స్టాపులు, రిజిస్ట్రేషన్లశాఖ కమిషనర్‌గా వి.రామకృష్ణ, గ్రామ, వార్డు సచివాలయాల జేసీగా శ్రీధర్ చామకూరి, శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటీడీఏ పీవోగా బి.నవ్య, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శిగా ఎస్.భార్గవి నియమితులయ్యారు. ఈమేరకు బదిలీలు, నియామక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ జారీ చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com